క్లుప్తంగా

నేత్ర వైద్య శిబిరం



నేత్రపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ సింహాచలం

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురంలో విజయనగరానికి చెందిన వెంకటరామ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నేత్ర వైద్య శిబి రం నిర్వహించారు.ఆప్తాలమిక్ సింహాచలం 88 మందికి నేత్ర పరీక్షలు చేసి, 20 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వైద్యశిబిరాన్ని జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి,సర్పంచ్ గొటివాడ దాసు,ఎంపీటీసీ గొటివాడ కన్నయ్య, నాయకులు కనిమొరక తిరుపతి, కనకరాజు సందర్శించారు. వెంకటరామ ఆస్పత్రి మేనేజర్ బాబ్జి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం



నగదు అందజేస్తున్న దాత సత్యం

చీపురుపల్లి: స్థానిక బాపూజీ వృద్ధాశ్రమంలో శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు మెరకముడిదాం మండలంలోని గరుగుబిల్లి గ్రామానికి చెందిన ఆవాల సత్యం రూ.13,600 ఆర్థిక సహాయం చేశారు. నగదును ఆశ్రమ నిర్వాహకుడు కోట్ల లక్ష్మణరావుకు ఆదివారం అందజేశారు. దాత మాట్లాడుతూ తన తల్లి సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదాన పథకం నిర్వహణకు సహాయం చేసినట్లు తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగి మృతి



ఇబ్రహీం (ఫైల్)

కొత్తవలస: స్థానిక తహసీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకుడు షేక్ ఇబ్రహీం (33) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఈయన కొద్ది రోజులుగా లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు.మృతుడికి భార్య, మూడేళ్ల బాబు, 11 నెలల పాప ఉన్నారు. మృతుడి దహనసంస్కారాలను స్వగ్రామం జామి మండలం అన్నంరాజుపేటలో ఆదివారం నిర్వహించారు. ఇబ్రహీం మృతికి తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీలు రమేష్,కోట అప్పారావు, ఆర్ఐ రాజేష్ సంతాపం తెలిపారు.

ఓటమి భయంతోనే...



మాట్లాడుతున్న జైహింద్‌కుమార్

గంట్యాడ: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక, ఓటమి భయంతో టీడీపీ వారు సీఎంపై దాడికి దిగారని, ఇది హేయమైన చర్య అని జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ ఖండించారు. రామవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌ని అంతమొందించేందుకు టీడీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. సీఎంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీడీపీ వారు ఇలాంటి హేయమైన పనులు మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు కిలపర్తి శ్రీరామ్మూర్తి, గురువులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై దాడి అమానుషం

పి.శ్రీనివాసరావు, గజపతినగర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు

గజపతినగరం: విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అమానుషమని గజపతినగరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పొట్నూరు శ్రీనివాసరావు ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాధరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈఘటనపై పోలీస్ అధికారులు త్వరగా దర్యాప్తు చేసి దోషులను పట్టుకుని శిక్షించాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

బొండపల్లి: ఎన్నికల నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో పాటు వాటిని పాటించాలని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు ప్రజలకు సూచించారు. మండలంలోని గొట్లాం గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు.ఎన్నికల కోడ్ అమలవుతున్నదీ లేనిదీ పరిశీలించారు. పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు ఎక్కడా ఉండకూడదని ప్రజలకు సూచించారు. అనుమతులు లేకుండా రాజకీయ పార్టీల ర్యాలీలు, ప్రదర్శనలు చేయకూడదని చెప్పారు. ఆయన వెంట సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అందరివాడని, ఆయన ఆశయాల సాధనకు అంతా కృషి చేయాలని గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు అన్నారు. అంబేడ్కర్ జయంతిని గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజ కవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప దార్శనికుడిగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజ్యాం గ నిర్మాతగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేడ్కర్ అని ఎమ్మెల్యేలు, పలువురు వక్తలు అన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జామి: భీమసింగిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



శృంగవరపుకోట: ధర్మవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



లక్కవరపుకోట: కొత్తపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, తదితరులు



దత్తిరాజేరు:పెదమానాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘ నాయకులు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు



శృంగవరపుకోట: కొట్టాం గ్రామంలో జైభీమ్ యూత్ నేతృత్వంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



శృంగవరపుకోట: ఎస్.కోటలో ఎస్టీయూ నేతృత్వంలో అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ



గజపతినగరం: ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వార్డెన్ గౌరి, విద్యార్థినులు



కొత్తవలస: కొత్తవలసలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి చిన్నారులకు పంచుతున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ రామస్వామి



గుర్ల: గుర్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జామి: జామిలోని అంబేడ్కర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద జైభీమ్ అంటూ నినాదాలు చేస్తున్న దళిత సంఘం నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో బాపూజీ సేవా సంఘం నేతృత్వంలో వేడుకలు



బొండపల్లి: బొండపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జైభీమ్ అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షుడు ఎర్రయ్య



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట జ్యోతిరావుపూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు



వేపాడ: వేపాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న దళిత సంఘం నేతలు



గజపతినగరం: గజపతినగరం ప్రధాన రహదారిలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తు బొత్స సాయిగురునాయుడు,తదితరులు



గుర్ల: భూపాలపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



చీపురుపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



చీపురుపల్లి: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహిస్తున్న ఉద్యోగ, దళిత సంఘాల నాయకులు



మెరకముడిదాం: గర్భాం మేజర్‌పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ గాబ్రియల్, పంచాయతీ కార్యదర్శి



వేపాడ: వావిలపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రాజేశ్వరి, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జైభీమ్ అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ, దళిత సంఘాల నాయకులు

మాక్ పాలిసెట్‌కు విశేష స్పందన



ఉత్తమప్రతిభ కనబరిచి నగదు బహుమతులు పొందిన విద్యార్థులతో లక్ష్య ఫౌండేషన్ సభ్యులు

శృంగవరపుకోట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పట్టణానికి చెందిన లక్ష్యఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మాక్ పాలిసెట్‌కు విశేష స్పందన లభించింది. లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు చీమలపాటి శర్మ, అజ్జాడ నరేష్, వి.ఈశ్వరరావు, బండారు మోహన్, రహీమ్ షేక్‌లాల్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 295 మంది విద్యార్థులు హాజరయ్యారు. జామి మండలం కుమరాం గ్రామానికి చెందిన విద్యార్థిని వి.యశస్విత ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో అలమండ గ్రామానికి చెందిన ఎస్.కార్తీక్, తృతీయ స్థానంలో మదనాపురం గ్రామానికి చెందిన బి.వనిత, నాలుగో స్థానంలో బక్కునాయుడుపేటకు చెందిన యు.ఎర్రినాయుడు, అయిదో స్థానంలో గొల్జాం గ్రామానికి చెందిన ఆర్.పూజిత నిలిచారు. వరుస పదిస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అతిథులుగా హాజరైన ఇంజనీర్లు విజయ్‌కుమార్, రేవతి, ఎం.సన్యాసిరావు, కె.పవిత్రలహరి, ఎం.సత్యసాహితి చేతుల మీదుగా నగదు బహుమతులు అందచేశారు.

చలివేంద్రం ప్రారంభం

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దేవస్థానం కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా వేసవిలో భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. కమిటీ వైస్ చైర్మన్ సూరు కుమార్, సభ్యులు వంకల కృష్ణ, కంది శ్రీరాములు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దేవస్థానం చైర్మన్ ఇప్పిలి గోవింద

వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

కొత్తవలస: మండలంలోని దేవాడ గ్రామ సమీపంలోని సారా తయారీ శిబిరాలపై కొత్తవలస సీఐ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్‌లు ఆదివారం దాడులు నిర్వహించారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. పోలీసుల అలికిడికి సారా తయారీదారులు అక్కడ నుంచి పరారయ్యారు. బెల్లం ఊటను నిల్వ ఉంచిన డ్రమ్ములు,పాత్రలను స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ తెలిపారు. ఎస్ఐ సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీకి శాశ్వత సమాధి తప్పదు

- సీఎం జగన్‌పై భౌతిక దాడి బాధాకరం
- జగన్‌ను తుదముట్టించాలని ప్రతిపక్షాల కుట్ర
- సీఎం జగన్‌కు వస్తున్న అపూర్వ ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు
- వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చీపురుపల్లిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ
- హాజరైన వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో–ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు

చీపురుపల్లి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో అధికారంలోకి రామని నిర్ధారించుకున్న తెలుగుదేశం పార్టీ కూటమి వికృత చేష్టలకు దిగుతోందని, అందులో భాగంగానే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై భౌతిక దాడికి పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో–ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన భౌతికదాడిని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చీపురుపల్లి పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. మూడు రోడ్ల జంక్షన్‌లో ప్రారంభమైన ర్యాలీని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం మెయిన్‌రోడ్, గాంధీ బొమ్మ జంక్షన్ వరకు కొవొత్తులతో ర్యాలీ చేపట్టారు. సీఎం జగన్‌పై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజావ్యవస్థలో విధానపరంగా ఎదుర్కొనాలే తప్ప భౌతికదాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. సీఎంపై జరిగిన దాడితో రాబోయే రోజుల్లో టీడీపీ శాశ్వత సమాధి కాబోతోందని అర్థమవుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న అపూర్వ ఆదరణ చూసి తట్టుకోలేక ఇలాంటి దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. జగన్‌పై భౌతిక దాడి కొత్త కాదని గతంలో ప్రజాసంకల్పయాత్రలో కూడా జరిగిందని, ఆ సమయంలో తానే ప్రత్యక్ష సాక్షిగా ఉన్నట్లు చెప్పారు. సీఎంపై భౌతిక దాడి జరిగినప్పటి నుంచి రాష్ట్రంలో కార్యకర్తలు, అభిమానులు ఎంతో తల్లడిల్లి పోయారని చెప్పారు. అయినప్పటికీ క్రమశిక్షణ కలిగిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు చాలా సంయమనం పాటించారని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న టీడీపీకి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్, పార్టీ రాజాం నియోజకవర్గ పరిశీలకుడు కె.వి.సూర్యనారాయణరాజు, చీపురు పల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, వలిరెడ్డి లక్ష్మణ, చీపురుపల్లి, గరివిడి జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వాకాడ శ్రీనివాసరావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెవర ఉమ, గరివిడి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



జామి: యాతపాలెంలో ఎమ్మెల్యే బొత్స అప్పలరసయ్యకు స్వాగతం పలుకుతున్న మహిళలు



కొత్తవలస: ముసిరాంలో ఇంటింట ప్రచారం చేస్తున్న రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డి రాంబాబు తదితరులు



లక్కవరపుకోట: పోతంపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): మందిరవలసలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు, నాయకులు



గుర్ల: శేషపుపేటలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు , నాయకులు



చీపురుపల్లి : రామలింగాపురంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు త్రినాథరావు, తదితరులు



వేపాడ: ఎం.శింగవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గజపతినగరం,ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య,కడుబండి శ్రీనివాసరావు అన్నారు. జా మి మండలంలోని యాతపాలెం,చిల్లపాలెం, తె లగపాలెం,కంది శ్రీరాంపురం, పీతలపాలెం,కొత్త భీ మసింగి, పాత భీమసింగి గ్రామాల్లో ఎమ్మెల్యే అ ప్పలనరసయ్య, ఎల్.కోట మండలంలోని పోతంపే ట, వేపాడ మండలంలోని ఎం.శింగవరం, బా నా ది, బల్లంకి గ్రామాల్లో ఎస్.కోట ఎమ్మెల్యే శ్రీని వాసరావు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ప్రచార సభల్లో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే సీఎంగా జగన్ కొనసాగాల్సి ఉందన్నారు.ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

ఇంటింట ప్రచారం: కొత్తవలస, చీపురుపల్లి,గరివిడి,గుర్ల, బొండపల్లి, మెరకముడిదాం మండలాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కొత్తవలసలో అగ్నిమాపక శాఖ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఫైర్ సిబ్బంది



గజపతినగరంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న అధికారులు



ఎస్.కోట ఫైర్‌స్టేషన్‌లో మౌనం పాటిస్తున్న సిబ్బంది

శృంగవరపుకోట/కొత్తవలస/గజపతినగరం: జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను ఎస్.కోట, కొత్తవలస, గజపతినగరం అగ్నిమాపక శాఖ కార్యాలయాల్లో ఫైర్ ఆఫీసర్లు షేక్ మదీనా, అశోక్‌కుమార్, ఎం.వి.ఎస్.రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా 1944 లో ఏప్రిల్ 14న బొంబాయిలో విక్టోరియా డాక్‌యార్డ్‌లో భారీపేలుడుతో సంభవించిన అగ్నిప్రమాదంలో అశువులు బాసిన 66 మంది ఫైర్‌సర్వీస్ సిబ్బందికి నివాళులర్పించారు. అంతకుముందు అగ్నిమాపకశాఖ పతకాన్ని ఆవిష్కరించారు. కొత్తవలసలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథులుగా శారద కర్మాగారం డిప్యూటీ సహాయ మేనేజర్ జి.శంకరరావు, ఫైర్ సేఫ్టీ హెడ్ పద్మాకర్, గజపతినగరంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.వి.రమేష్, డీటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.